## రెండున్నర ఏళ్ల బాలుడికి హెర్నియా ఆపరేషన్



**సిద్దిపేట అర్బన్, మార్చి 10, ప్రభాతవార్త:** సిద్దిపేటలోని సిరి చిల్డ్రన్ అసుపత్రిలో సిద్దిపేట పట్టణానికి చెందిన రెండున్నరేళ్ల బాలుడికి హెర్నియా అపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైద్యులు సాయిరాం, దీపక్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇంత చిన్న వయస్సులో ఇటువంటి సమస్యలు రావడం చాలా అరుదు అని అందులో పిల్లలకు అపరేషన యడం చాలా కష్టతరం అని తెలిపారు. కడుపు నొప్పితో వచ్చిన బాలుడికి పరీక్షలు నిర్వహించిన అనంతరం అపరేషన్ అవస రమని సుమారు మూడు గంటలు పాటు కష్టపడి అపరేషన్ విజయంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బాలుని పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం.డి.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఎండలకు ఎండుతున్న వాగులు



ఎండిపోతున్న వాగుల దృశ్యం

**సిర్గాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:** ఎండల తీవ్రతకు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రవహిస్తున్న ప్రధాన వాగులు ఎండు ముఖం పట్టాయి. వారం రోజుల వరకు నిండు కుండలా ఉన్న వంగ్దాళ్, వాసర్ ఊర,సంగం, కర్రె, పొట్పల్లి తదితర వాగులు, చెక్‌డ్యాంలలోని నీరు ఎండల తీవ్రతతో ఎండిపోతున్నాయి. ఆయా గ్రామాల్లోని బోర్లు, బావుల్లో సైతం నీరు అడుగంటిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్చి నాటికే ఎండల పరిస్థితి ఇలా ఉంటే ఇక ఏప్రిల్, మే మాసాలను ఊహించుకుంటే భయాందోళనగా ఉందని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## రైతాంగానికి సాగు నీరు అందించాలి

### ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా రైతుల పక్షాన పోరాటాలు చేస్తాం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు లేఖ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లా రైతాంగానికి సాగునీరు అందించి తక్షణమే అదుకోవాలని.. రాజకీయాలు కాకుండా రైతు ప్రయోజనాలపై దృష్టి సారించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అదివారం రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాశారు. సాగునీరు లేక కొత్త బోర్లు వేసుకోవడంతో రైతులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. అరుగాలం శ్రమించి వరి పంట సాగుచేస్తున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ శివారులోని రంగనాయకసాగర్‌లోకి వెంటనే 1 టిఎంసి నీటిని ఎత్తిపోయాలన్నారు. ఆందోళనలో ఉన్న రైతుల సమస్యను పరిష్కరించకుంటే రైతుల పక్షాన పోరాటాలు చేస్తామన్నారు. సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో సాగుచేస్తున్న యాసంగి పంటలు చేతికి రావాలంటే వెంటనే సాగు నీరు అందించాలన్నారు. గత నాలుగు ఏళ్లలో ముందస్తు ప్రణాళిక ప్రకారం రైతులకు ఇబ్బందులు రాకుండా సరిపడా సాగునీటని అందుబాటులో ఉంచామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీటిని అందించడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. అంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్‌లో సైతం 1 టిఎంసి నీటిని నిల్వ ఉంచాలన్నారు.

## నేడు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**జహీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ఈ నెల 11న జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ బాధ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కమిటీ చైర్మన్‌గా మాజీ మంత్రి ఆగమ చంద్రశేఖర్ తనయుడు ఆగమ సాయి చరణ్, వైస్ చైర్మన్ న్యాల్‌కల్ మండలం మెటల్‌కుంట మాజీ సర్పంచ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు ఉదయం 11 గంటలకు పట్టణంలోని మార్కెటింగ్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆయా మండలాలనుంచి కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో చేరుకుని విజయవంతం చేయాలని వారు సూచించారు.

## 150 కిలోల గోటి తలంబ్రాలకు ప్రత్యేక పూజలు



గోటి తలంబ్రాలు (వడ్ల)ను ప్యాకెట్లలో నింపుతున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, మార్చి 10 (ప్రభాతవార్త):** భద్రాచలం దేవస్థానం నుండి ఆదివారం శ్రీరామకోటి భక్త సమాజంకు అందిన 150 కిలోల గోటి తలంబ్రాలకు ఆ సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు వడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్యాకెట్లుగా తయారుచేసి భక్తులకు అందించడానికి సిద్ధం చేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రామకోటి సంస్థ అందించే గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామనామాన్ని స్మరిస్తూ వడ్లను గోటితో ఒలిచి మాకు అందించాలని తెలిపారు. గత సంవత్సరం 30 వేల మంది భక్తులు పాల్గొనగా ఈ సంవత్సరం లక్ష మంది భక్తులు పాల్గొని తరించేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో మెదక్ విద్యార్థులు ప్రతిభ



జాతీయ స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ సాధించిన విద్యార్థులు

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి10 ప్రభాతవార్త:** జాతీయస్థాయి కరాటే పోటీలలో మెదక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని రెన్‌జూకీ షోటోకాన్ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్ షైన్ షోటోకాన్ కరాటే క్లబ్ వారు ఆదివారం రెండవ జాతీయ స్థాయి కరాటే చాంపియన్స్‌ను మనోహరాబాద్‌లోని శ్రీ శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కరాటే పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, గోవాతోపాటు 10 రాష్ట్రాల నుండి 1500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కరాటే పోటీలలో రెన్‌జూకీ షోటోకాన్ మెదక్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులు గర్ల్స్ టీం కటాస్ విభాగంలో మనస్విని, రక్షిత, హనా ఎవలెన్ (బంగారం), అండర్ 8 విభాగంలో జయశ్రీ (బంగారం), అండర్ 9 విభాగంలో నిశ్విత (బంగారం), అండర్ 12 గర్ల్స్ విభాగంలో మిన్ను (బంగారం), కరిష్మా (సిల్వర్), అండర్ 13 విభాగంలో బినీత (గోల్డ్), నిఖిత (సిల్వర్), బాలుర అండర్ 8 కటాస్ విభాగంలో విహాన్ (బంగారం), అండర్ 9 కటాస్ విభాగంలో సుదీష్, సుధాన్స్, అండర్ 13 బాయ్స్ కటాస్ విభాగంలో శ్రీరామ్(బంగారం), బ్రౌన్ బెల్ట్ అండర్ 11 విభాగంలో కనిష్క చారి (బంగారం), అండర్ 12 విభాగంలో షన్‌ప్రజీత్ (గోల్డ్), అండర్ 13 విభాగంలో శ్రీరాజ్ (బంగారం) పతకాలు మొత్తం 14 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. ఈ పతకాలు సాధించిన వారు ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ దినకర్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం బాగుంటుంది

**కొండపాక, మార్చి 10, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం బాగుంటుందని ఎంపిపి ఉపాధ్యక్షులు దేవి రవీందర్ అన్నారు. అదివారం కుకునూర్‌పల్లి మండలం లకుడారం గ్రామంలో నాబార్డు సహకారంతో మగ్గంవర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై 20 రోజుల శిక్షణా శిబిరం ఐఆర్డీఎస్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం బాగా డిమాండ్ ఉన్న మగ్గంవర్క్ నేర్చుకోవాలని దీంతో మంచి లాభాలు ఉంటయ న్నారు. కందురి ఐలయ్య, కొండపాక సెర్ప్ ఎపిఎం శ్రీనివాస్, సీసీ యాకుబ్, వివో లీడర్లు బాలలక్ష్మీ, మంకని కవిత ఐఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగంలు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం సొంతంగా వ్యాపారం ప్రారంభించుకోవడానికి అవసరమైన రుణాలను గ్రామ సంఘం లేదా బ్యాంకుల నుంచి తీసుకోవడానికి సహకారం అందిస్తామన్నారు.కార్యక్రమంలో ప్రవీణ్, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో 'హాఫ్ మారథాన్' అభినందనీయం

### రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హాఫ్ మారథాన్ పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మార్చి 10, ప్రభాతవార్త**

మెట్రోపాలిటన్‌లాంటి సిటీలలో జరిగే హాఫ్ మారథాన్ కార్యక్రమం హుస్నాబాద్‌లో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పోలీస్, రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన హాఫ్ మారథాన్ 4వ ఎడిషన్ పరుగు పోటీల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఊపి ప్రారంభించి 5కె రన్‌లో పాల్గొని పోటీదారులను ఉత్సాహపరిచారు. పరుగులో పాల్గొని పూర్తి చేసిన అంధుడితోపాటు వృద్ధుడిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా హుస్నాబాద్‌లో రన్నర్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వచ్చే 5వ ఎడిషన్ మారథాన్ పరుగు పోటీలలో యువత ఎక్కువగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. రన్ పూర్తిచేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ మెడల్స్ అందజేయడంతో పాటు శుభాకంక్షలు తెలిపారు. ఓడినవారు నిరాశ చెందకుండా మరోసారి ప్రయత్నాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వెంకన్న, టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, హుస్నాబాద్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**యువత చెడు దారి పట్టకండి...**

యువత చెడుదారులు పట్టకుండా క్రీడలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని (పోతారం ఎస్) గ్రామంలో జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డి పోటీలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన మంత్రికి క్రీడాకారులు ఘనంగా స్వాగతించారు. జరుగుతున్న క్రీడల్లో పాల్గొన్న మంత్రి క్రీడాకారులతో కలసి కబడ్డీ ఆడుతూ కింద పడి తిరిగి లేచి క్రీడాకారుల్లో ఉత్తేజం నింపారు. యువత చెడు అలవాట్లకు నోనవకుండా ఉండేందుకు క్రీడాకారుడు కృష్ణ ప్రతీ ఏటా ఈ పోటీలు నిర్వహించడం పట్ల ఆయనను అభినందించారు. తానూ చిన్నతనంలో కబడ్డి ఎక్కువగా ఆడేవాడినని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వెంకన్న, టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, హుస్నాబాద్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న మంత్రి...**

హుస్నాబాద్ పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేణి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్య పరిక్షలు చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గతంలో కరీంనగర్‌లో అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు స్మశానవాటికలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఇదేక్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్లు, వైకుంఠ దామాలు పెట్టాలని ఆర్డీవో,కలెక్టర్‌లతో మాట్లాడుతామన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థంగా మంత్రి ఒక వైకుంఠ ధామం డొనేట్ చేస్తానని,అందుకు రెండు, మేడు ఫ్రీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహిస్తానని మాటఇస్తే ఒక అంబులెన్స్‌కొనిస్తానని హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్‌వారు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తామంటే శాసనసభ్యులుగా, మంత్రిగా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.



కబడ్డి పోటీలలో కింద పడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



స్వామి వారికి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

## 8వ ఆదివారం భారీగా తరలివచ్చిన భక్తులు

### స్వామి వారికి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**కొమురవెల్లి, మార్చి 10, ప్రభాతవార్త :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి అలయం 8వ అదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారి దర్శనానికి వరంగల్, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అలయ ప్రాంగణాలు మల్లన్న నామస్మరణతో మార్మోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో బాలాజీ, అలయ పాలక మండలి చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అలయ ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**మర్కుక్, మార్చి 10 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీఉమామహేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ప్రారంభించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఉమామహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి యేటా అద్భుతంగా నిర్వహిస్తారని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డిని, అతిథులను ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీరాములుగౌడ్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఎంపిటిసి నరేందర్, ఆలయ పూజారి వెంకటనరసింహశర్మ, వీరేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



వంగ్దాళ్ శివారులో కాలిపోయిన హరితహారం మొక్కలు

## వంగ్దాళ్‌లో కాలిపోయిన హరితహారం మొక్కలు

**సిర్గాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వంగ్దాళ్ గ్రామ శివారులో హరితహారం మొక్కలు ఆదివారం మంటల్లో కాలిపోయాయి. ఆర్‌అండ్‌బి బిటి రోడ్డు నుంచి వంగ్దాళ్ గ్రామం వరకు ప్లాంటేషన్‌లో గతంలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో మొక్కలకు మంటలు అంటుకుని హరితహారం మొక్కలు కాలిపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం, విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయాన్ని పంచాయతీ కార్యదర్శి విజయ్ దృష్టికి ప్రభాతవార్త తీసుకుపోగా మొక్కలు మంటల్లో కాలిపోయిన విషయం వాస్తవమే అని కాలిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటుతామని పంచాయితీ కార్యదర్శి విజయ్ వివరణ ఇచ్చారు.

## జిల్లాలో బిజెపి మండల అధ్యక్షుల నియామకం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలోని వివిధ మండలాలకు బిజెపి మండల అధ్యక్షులను నియమించినట్లు అ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి అదివారం తెలిపారు. గజ్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా దేవులపల్లి మనోహర్ యాదవ్, జగదేవాపూర్ మండల అధ్యక్షులుగా మంద ఐలయ్య, కొండపాక మండల అధ్యక్షులుగా నీల సత్యం, కుకునూర్‌పల్లి మండల అధ్యక్షులుగా అనుముల సంపత్‌రెడ్డి, ములుగు మండల అధ్యక్షులుగా మన్నె శ్రీనివాస్, మర్కూక్ మండల అధ్యక్షులుగా సాయిరెడ్డి రాంరెడ్డిలను నియమించినట్లు తెలిపారు.

## బిజెపి మున్సిపల్ అధ్యక్షుడిగా మనోహర్‌యాదవ్

**గజ్వేల్, మార్చి 10 (ప్రభాతవార్త):**

బిజెపి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన అధ్యక్షునిగా దేవులపల్లి మనోహర్‌యాదవ్‌ను నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి నియామకపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పట్టణ అధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, సీనియర్ నాయకులు యెల్లు రామిరెడ్డి, విభీషన్‌రెడ్డి, ధరం గురువారెడ్డి, కుడిక్యాల రాములు, వెంకటరమణ, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రమణీయం రథోత్సవం.. పులకరించిన భక్తులు

**పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త:**

ఏడుపాయల్లో ఆదివారం కనులపండువగా రథోత్సవం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు చేరుకుని రథోత్సవాన్ని ఆసక్తిగా తిలకించారు. ఏడుపాయల దండకారణ్యం అమ్మవారి నామస్మరణతో దద్దరిల్లింది. రథోత్సవ కార్యక్రమం సాంప్రదాయబద్దంగా ఆలయ కమిటీ చైర్మన్, పాలక మండలి సభ్యులు, ఇఓ మోహన్‌రెడ్డి, తహసీల్దార్‌లు నాగ్సాన్‌పల్లికి చెందిన బొట్టుదారులైన పటేల్ వతన్‌గల రంగారెడ్డి గారి సాయిరెడ్డి ఇంటికి చేరుకుని బొట్టు సమర్పించి రథోత్సవం కార్యక్రమానికి 18 బాటల వారితో కలిసి రాజగోపురం వద్ద ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసి చవడి వద్ద కూర్చుంటారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈకార్యక్రమం ముందుగా చైర్మన్ బాలగౌడ్, పాలక మండలి సభ్యులు, ఇఓ మోహన్‌రెడ్డి రాజగోపురం వద్ద నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందన పెద్ద పటేల్ వద్దకు డప్పుచప్పుళ్ల, మేళతాళాల మధ్య ఎండోమెంట్ కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారులను ఎదుర్కొని అమ్మవారి ఆలయానికి చేరుకుని అక్కడి నుంచి దుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా రథం వద్దకు ఎదుర్కొని వస్తారు. 18 కులాలకు చెందిన పనిబాటల వారు రథం ముందు పట్టు పరిచి మంత్రాలతో దండకాలు వేస్తూ అన్నం వ్రతం పట్టు పోస్తారు. దుర్గమ్మ నామస్మరణతో రథం లాగే కార్యక్రమం రథం గుండు నుంచి రాత్రి 12 గంటల వరకు రాజగోపురం వరకు రథోత్సవం చేరుకుంటుంది. ఆలయానికి చేరుకున్న భక్తులు రథాన్ని లాగి తమ భక్తిని చాటుకుంటారు.

**అబ్బురపర్చిన రథం అలంకరణ...**

ఏడుపాయల మహా జాతర చివరి ఘట్టమైన రథోత్సవ కార్యక్రమానికి దేవాదాయ శాఖ సిబ్బంది సుందరంగా రథాన్ని అలంకరించారు. ఆయా రంగులతో, పూలు, కాగితాలతో, ఆరటి, మామిడి ఆకులు, విద్యుత్ దీపాలతో రథాన్ని అందంగా అలంకరించారు. రథంలో ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించుకుని ఊరేగింపు నిర్వహించగా భక్తులు కనులారా రథోత్సవాన్ని వీక్షించారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు...**

ఏడుపాయల వనదుర్గ భవాని మాతను మహా జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం అదిలాబాద్ జిల్లా కానాపూ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్‌ను ఆలయ కమిటీ చైర్మన్ బాలగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

**పారిశుధ్య సేవలు బేష్...**

మూడు రోజులుగా కొనసాగుతున్న మహాజాతర ఉత్సవాల నిర్వహణలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్య లో 800 మందితో పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. ఆలయానికి లక్షలాదిగా చేరుకున్న భక్తులు పారిశుధ్య కార్మికులు అందించిన సేవలను కొనియాడారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల సేవలు అమోఘని చెప్పవచ్చు.

**బోనమెత్తిన శ్యామల...**

మహాజాతరలో వనదుర్గా భవాని మాతకు జోగిని శ్యామల బోనంసమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోగిని శ్యామలకు ఆలయ కమిటీ చైర్మన్ బాలగౌడ్ శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని, జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమం లో ఆలయ కమిటి పాలక మండలి బాధ్యులు వెంకటేశం, మనోహర్, మోహన్‌రావు, శ్రీనివాస్ రావు, చక్రపాణి, యాదయ్య, బాగారెడ్డి, సాయిలు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

**దాత సహాయంతో రథం..**

ఏడుపాయల దుర్గమ్మ తల్లికి 13లక్షల రూపాయలు వెచ్చించి రథాన్ని వితరణ చేసిన డైరెక్టర్ చక్రపాణి. అమ్మవారికి తమ కుటుంబ సభ్యుల సహకారంతో నూతన రథాన్ని అందించేందుకు పూనుకోవడంతో మెదక్ పట్టణానికి చెందిన చంద్రభవన కుటుంబ సభ్యులు రమేష్ గుప్తా 13 లక్షల వెచ్చించి నూతన రథాన్ని చైర్మన్ బాలగౌడ్, ఈఓ మోహన్‌లకు అందచేశారు.

ఈ నూతన రథంలో అమ్మవారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు.



అందంగా అలంకరించిన రథం, బోనమెత్తిన శ్యామల, అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్

## వరకట్నం వేధింపులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య

### -అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, అతని తమ్ముడు వేధింపులు

**అమీన్‌పూర్, మార్చి 10 ప్రభాతవార్త:** మండలంలోని పటేల్ గూడలో విషాదం చోటుచేసుకుంది. వరకట్నం వేధింపులు తాళలేక మనస్తాపంతో వివాహిత ఆమని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పటేల్ గూడ సృజన లక్ష్మీ నగర్ కాలనీలో జరిగింది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి గ్రామానికి చెందిన ఆమని(30) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని. హరీష్‌తో 2019లో వివాహం జరిగింది. వారికి రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. వృత్తిరీత్యా పటేల్ గూడలో నివాసం ఉంటున్నారు. పెళ్లి సమయంలో అన్ని లాంచనాలతో కట్నకానుకలు ఇచ్చి వివాహం జరిపించారు. ఆమని భర్త ఎలాంటి పనులు చేయకుండా జులాయిగా తిరుగుతూ డబ్బులు ఖర్చు చేసేవాడు. పలు మార్లు అర్ధరాత్రిపూట ఆమని తండ్రికి ఫోన్‌చేసి నీ కూతురిని చంపేస్తానంటూ బెదిరించేవాడు. అదేవిధంగా 8వ తేదీన హరీష్ ఫోన్ చేసి తమ కూతురు చనిపోయిందని తెలిపాడు. హరీష్ తమ్ముడు వెంకటేష్ మృతురాలు ఆమని తమ్ముడు నవతేజ్‌కి ఫోన్ చేసి ఆమని చనిపోయినట్లు తెలపగా ఆమని కుటుంబ సభ్యులు పటేల్ గూడ సృజన లక్ష్మీనగర్‌కు వచ్చి చూడగా ఆమని ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమని భర్త హరీష్, తమ్ముడు వెంకటేష్, కుటుంబ సభ్యులే ఆమని మృతికి కారణమని నవతేజ్ కుటుంబ సభ్యులు తెలిపారు. అదనపు కట్నం కింద 10 లక్షలు ఇవ్వనందుకు ఆమనిని చిత్రహింసలకు గురిచేసినందుకు ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తమ్ముడు నవతేజ్ అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఐ సదా నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మహిళలు తమ ఆధిక్యాన్ని గుర్తించడం లేదు

- కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి



పురస్కారాలను అందిస్తున్న మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:**
మహిళలు తరతరాలుగా పురుషులకన్నా ఆధిక్యంగా ఉన్న కానీ వారికి వారు గుర్తించుకోవటం లేదని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కళాదర్బార్ ప్రముఖ సాంస్కృతిక సంస్థ అధినేత పొత్తూరి రంగారావు నిర్వహణలో మహిళా దినోత్సవం సందర్భంగా భిన్నరంగాలకు చెందిన మహిళలకు ఝాన్సీ లక్ష్మీభాయ్ నారీ శక్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వేణుగోపాలాచారి హాజరై సంగీత రంగంలో పర్ణిక, సినీరంగంలో సబిత, సాహిత్యరంగంలో శశిబాల, ఆరోగ్యంగంలో సాయిసుధ, ఐటి రంగంలో నాగజ్యోతితి, వైద్యరంగంలో డాక్టర్ అనూరాధ, వ్యాపార రంగంలో సౌమ్యచందలకు అందించి గౌరవించారు. అనంతరం వేణుగోపాలాచారి మాట్లాడుతూ అక్కడక్కడ మహిళలపై ఆకృత్యాలు జరుగుతున్నాయనని, వాటిని మహిళా సంఘాలు ధీటుగా ఎదుర్కొంటున్నాయి కానీ మహిళలు మరింత సంఘటితం కావాల్సి ఉందన్నారు. ప్రముఖ నాట్యగురువు సోమనాథ్, సినీనిర్మాత ఆర్.వెంకటేశ్వరరావు, కళ రఫీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి తొలుత త్రినాథరావు, చింతలపాటి సురేశ్, అనూష, శ్రీదేవి పాడిన పాటలు అందరిని అలరించాయి.

## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. ఆదివారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, సహదాతలు చేపూరి లక్ష్మణ్, చేపూరి బాలకృష్ణ, మల్యావంపు సురేందర్, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, కోశాధికారి సిహెచ్.శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఏ.బాల కుమార్, ప్రాజెక్టు చైర్మన్ టి.రవీందర్‌గుప్త, గుడిశెట్టి శంకరయ్య, సభ్యులు పల్లెర్ల రమేశ్,శుభమస్తు శ్రీనివాస్, న్యాయవాది వెంకట సుబయ్య, కెవివి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాల లోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలన్నారు.

**జైజవాన్ జైకిసాన్ జై కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'కల్చరల్ ఫెస్ట్'**

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** జైజవాన్ జైకిసాన్ జై కళాకార్ ఆర్గనైజేషన్, ఏబీసీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'కల్చరల్ ఫెస్ట్' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత రమణరావు వివరించారు. శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యం, జానపద సంగీతం, జానపద నృత్యం, మిమిక్రి, మోనో యాక్షన్, మేజిక్, వేదిక్ మ్యాథమెటిక్స్, అబాకస్, యోగా తదితర అంశాలతో ఈ కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్ 20న ఈ కార్యక్రమాన్ని నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరఫున సర్టిఫికేట్లు ప్రదానం చేస్తామని, ఈ అంశాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొనదలచిన వారు 7842278899 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చని, మార్చి 25లోగా దరఖాస్తులు అందించాలని సూచించారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే వివేకానంద



ఎమ్మెల్యేను కలిసిన స్థానికులు

**పేట్ బషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. గత పదేళ్ళ కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని కాలనీని మరింత వేగవంతంగా అభివృద్ధి చేయాలని కోరుతూ, కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.అదేవిధంగాపలు కాలనీలలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌ కర్యం కలుగకుండా చూడాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు.

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డిప్యూటీ మేయర్



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్

**నిజాంపేట్, మార్చి 10, ప్రభాతవార్త**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, చలసాని భారతి ఆధ్వర యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 7వ డివిజన్ కార్పోరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్‌లు ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ లందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళ లు అన్ని రంగాలలో రాణిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో రంగాల్లో విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుడు శ్రీలత, సుజాత రెడ్డి, వాణి, రాజేశ్వరి, నాగలక్ష్మీ్మ, నళిని, అడుసుమిల్లి, మాధవి, పద్మ, శిరీష, శోభ, సరళ, కుమారి, రేఖరా జు తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి వేటూరి ప్రభాకరశాస్త్రి : ఉప్పల శ్రీనివాస్‌గుప్త



ప్రసంగిస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:**
బహుముఖ ప్రజ్ఞాశాలి వేటూరి ప్రభాకరశాస్త్రి అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త, కవి, రచయిత, విమర్శకులు వేటూరిప్రభాకర శాస్త్రి యాదిలో కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై వేటూరి ప్రభాకరశాస్త్రిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రసంగించారు. కవిగా,చరిత్ర, శాసన పరిశోధకుడిగా, రేడియో నాటక రచయితగా ,ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా ఆయనతనదైన ముద్ర వేశారన్నారు. చరిత్రలో లభ్యమవుతున్న మొట్టమొదటి తెలుగు పదము 'నాగబు' ప్రభాకరశాస్త్రి కనుగొన్నదేనని అన్నారు. 'కలికి చిలుక', 'కడుపు తీపు', 'దివ్యదర్శనం', 'ముణ్ణాళ్ల ముచ్చట', 'కపోతకథ' వంటి ఖండకావ్యాలను రచించారన్నారు. సాహిత్యచరిత్ర ఆ జాతి మనోవికాస వైభవానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు.ప్రభాకరశాస్త్రి తెలుగులో అనేక కావ్యాలు రచించడంతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారని, ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారాలతో సవివరంగా పరిష్కరించి ప్రకటించిన గొప్పవ్యక్తి వేటూరి ప్రభాకరశాస్త్రి అని అన్నారు. వేటూరి ప్రభాకరశాస్త్రి వంటి వ్యక్తులు ప్రపంచ సాహితీ చరిత్రకు ప్రకాశం వంటి వారని, ఆయన మేధావి కంటే, తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలు మోసిన 'కూలి' అని అన్నారు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యుడు వేటూరి ప్రభాకరశాస్త్రి అని, 12వ ఏటనే పరభాషలో కవితా సుమాలు వెదజల్లారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు జయసూర్య, గానసభ కార్యవర్గసభ్యురాలు గుండవరపు గీతాదేవి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి : టీఎస్‌యూటిఎఫ్



టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశాలలో ప్రసంగిస్తున్న అధ్యక్షులు కే.జంగయ్య

**ముషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:**
న్యాయపరమైన చిక్కులను తొలగించి, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రకమిటీ నేతలు డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశాలలో భాగంగా ఆదివారం దోమలగూడలోని కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు కే.జంగయ్య, చావరవి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించటంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. గత ప్రభుత్వం కన్నా విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపు స్వల్పంగా పెంచటం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) రద్దు చేస్తానని హామీ ఇచ్చారు కాబట్టి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు సామాజిక భద్రతను కల్పించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల డిఏను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 317 కారణంగా వేరుచేయబడి, బ్లాక్ చేయబడిన 13 జిల్లాల్లో బదిలీల కోసం ఎదురుచూస్తున్న స్పౌజ్‌లకు న్యాయం చేయాలని, పండిట్, పిఈటీల అప్గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి, వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, ఉన్నత పాఠశాలలో జూనియర్, రికార్డ్ అసిస్టెంట్స్‌ని నియమించాలని, పాఠశాలల పరిశుభ్రతకై పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు, చావ దుర్గాభవాని, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకులు పి.మాణిక్‌రెడ్డి, కుటుంబసంక్షేమనిధి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కే.సోమశేఖర్, ఎం.వెంకట్, వి.శాంతికుమారి, ఈ.గాలయ్య, ఎస్.మల్లారెడ్డి, డి.సత్యానంద్, జి.నాగమణి, కే.రవికుమార్, ఎస్.రవిప్రసాద్‌గౌడ్, అడక్‌కమిటీ కన్వీనర్ మహబూబ్‌అలీ మరియు వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిద్ర తగ్గితే పెను ప్రమాదం ... పిల్లలు,మహిళల్లోనూ నిద్రలేమి సమస్య

**బేగంపేట మార్చి 10,ప్రభాతవార్త**
మంచి నిద్ర అనేది మన భౌతిక,శారీరక ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని,అది ఏమాత్రం తగ్గినా చాలా ప్రమాదాలు పొంచి ఉంటాయని డాక్టర్ బి.భాస్కరరావు అన్నారు.ఆదివారం సికింద్రాబాద్ పరిధిలోని ఓ ప్రయివేటు అస్పత్రిలో నిద్రపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మొత్తం జీవిత కాలంలో మూడోవంతు భాగం నిద్రలోనే గడిపేస్తామన్న విషయం చాలా మందికి తెలియదన్నారు.మన జ్ఞాపకశక్తి,మూడ్ బాగుండటానికి,జీవక్రియలు సరిగా సాగడానికి ,జీర్ణవ్యవస్థ సక్రమంగా ఉండేందుకు, రోగనిరోధక శక్తి తగినంతగా ఉండేలా చూడటానికి కూడా నిద్రే కీలకమన్నారు. పల్మనాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణకు స్లీప్ స్పెషలిస్ట్ ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ వి.వి.రమణ ప్రసాద్ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నిద్రకు సంబంధించిన వివిధ సమస్యల వల్ల ప్రపంచంలో దాదాపు 90కోట్ల మంది,భారతదేశంలో 10కోట్ల మంది ప్రభావితం అవుతున్నారని అన్నారు.వీటిలో ప్రధాన మైంది అబ్ స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా(ఓఎస్ఏ) పడుకున్నపుడు మధ్యమధ్యలో నిద్రాభంగం కలగడం,ఊపిరి సరిగా అందకపోవడం,దీనివల్ల పొద్దున లేచేసరికి తగినంత నిద్ర లేనట్లు అనిపించడం లాంటివి ఉంటాయన్నారు.దీనివల్ల సడెన్ కార్డియాక్ అరెస్ట్. పక్షవాతం,గుండె లయ తప్పడం,డ్రైవింగ్ చేస్తున్న సమయంలో కునుకు తీయడం వల్ల రోడ్డు ప్రమాదాలు వంటి ముప్పు ఉంటుందన్నారు.అందుకే దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లతాశర్మ,డాక్టర్ మన్మధరావు, డా.విశాల్,డా.మహేష్, డా.జీ.వీ.లక్ష్మి, డా.చిరాలీషా,డా,క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోగుల రాజేశంను వెంటనే విడుదల చేయాలి

-స్థానిక పోలీసులకు సమాచారం లేకపోవడం విచారకరం

-ప్రొఫెసర్ హరగోపాల్



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** పౌరహక్కుల సంఘం వరంగల్ జిల్లా కోశాధికారి పోగుల రాజేశంను ఛత్తీస్‌ఘడ్ పోలీసులు ఎలాంటి సమాచారం లేకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే రాజేశంను విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. రాజేశంపైన, ఛత్తీస్‌ఘడ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్, ఉపా చట్టాన్ని ప్రయోగించడం సరైంది కాదన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాజేశం కుటుంబ సభ్యులతో కలిసి ప్రొఫెసర్ హరగోపాల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన రాజేశం ఫిబ్రవరి 11న ఉదయం 9 గంటలకు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు రెండు వాహనాల్లో వచ్చి బలవంతంగా అరెస్టు చేసి తీసుకుపోవడం చట్టవ్యతిరేకమన్నారు. తెలంగాణ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఛత్తీస్‌ఘడ్ పోలలీసులు అరెస్టు చేయడం సరైంది కాదని, స్థానిక పోలీసులకు కూడా సమాచారం లేకుండా అరెస్టు చేయడం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా చేస్తోందని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం పున:సమీక్షించుకోవాలని, రాజేశం కుటుంబ సభ్యులు ఎక్కడకు తీసుకుపోయారనే ఆందోళన చెందుతున్నారని, కనీసం కోర్టులో కేసు వేసి అతడిని విడుదల చేసే విధంగా కూడా లేకుండా ఛత్తీస్‌ఘడ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్న, ఉపా చట్టాన్ని ప్రయోగించడం సరైంది కాదన్నారు. పోగుల రాజేశం భార్య మల్లవ్వ మాట్లాడుతూ ఇంటికి వచ్చి దొంగల్లా తన భర్తను పోలీసులు తీసుకెళ్లారని, ఇదేమిటని ప్రశ్నిస్తే నన్ను నెట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్ర, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, పోగుల రాజేశం కుమారుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఓబీసీల సంక్షేమాభివృద్ధి కోసం కేంద్రం నిధులు

-బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్



కార్యక్రమంలో పాలొన్న బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కార్పొరేటర్ పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్,

**చిక్కడపల్లి, మార్చి 10ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీల సంక్షేమాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో గాంధీనగర్ డివిజన్ బిజెపి ఓబీసీ సామాజిక సమ్మేళనం బిజెపి ఓబీసీ మోర్చ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, కుల సంఘాల నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు రచ్చశ్రీనివాస్, యాదవ సంఘం నేత ప్రకాశ్‌యాదవ్, మూదిరాజ్ సంఘం నుంచి బాలకృష్ణ మూదిరాజ్, రజక సంఘం నుంచి నర్సింహా, గౌడ సంఘం నుంచి విజయకుమార్‌గౌడ్, వివిధ సంఘాల నాయకులు, బిజెపి ఓబీసీ మోర్చ నేత ఉమేశ్, నాయకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ బిసిల సంక్షేమం, అభివృద్ధితో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కేంద్రప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని, విశ్వకర్మ ద్వారా చేతివృత్తులకు చేయూతనందించిందన్నారు.దేశ సమగ్రాభివృద్ధి కొనసాగాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మరోసారి మోదీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. సంఘసంస్కర్త సావిత్రిబాయ్ పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ



పేద ముస్లిలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త :**
రంజాన్ మాసం సందర్భంగా నగర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మహ్మద్ మూసా ఖాశిం ఆధ్వర్యంలో ఆదివారం చార్మినార్ సమీపంలోని అలీజాకోట్లలో జరిగిన కార్యక్రమంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముజాహిద్ హుస్సేని,మహ్మద్ మూసా ఖాశిం,హైదర్ అలీ జాఫ్రీ,అనిల్,ఫిరోజ్,వసీం పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ ఆధ్వర్యంలో మారథాన్ ర్యాలీ

**యూసుఫ్‌గూడ, మార్చి 10, ప్రభాతవార్త :**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కృష్ణకాంత్ పార్కు నుండి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం వరకు ఆదివారం భారత్ జోడో న్యాయ్ యాత్రకు మద్దతుగా యూత్ కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ ఆధ్వర్యంలో మారథాన్ ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.వి.శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ ర్యాలీలో క్రీడాకారులు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం విజేతలకు బహుమతులతో పాటు వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిందని దేశాన్ని ప్రైవేటు పరం చేసి ప్రభుత్వ ఆస్తులను గుజరాతి కంపెనీలకు అమ్మేస్తున్నారని ఆరోపించారు.రాహుల్ గాంధీ నిరుద్యోగ యువత కోసం ఐదు గ్యారెంటీలను ప్రకటించారని యూత్ కాంగ్రెస్ ఈ గ్యారెంటీలను గడపగడపకు తీసుకువెళ్ళి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ అజారుద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, నిర్వాహకులు అసదుద్దీన్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌రెడ్డి, కార్పోరేటర్ రాజీవ్ రెడ్డి, రాపర్తి గోపి, ఆవేజ్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తన్ను ఖాన్‌పై ఫిర్యాదు చేసిన అధికారి

**యూసుఫ్‌గూడ, మార్చి 10, ప్రభాతవార్త :**
మధురానగర్ పరిధిలో రౌడీషీటర్ తన్ను ఖాన్ ఆగడాలు మితిమీరిపోతున్నాయంటూ బల్దియా అధికారి వాపోయారు. మధురానగర్‌లో నాలాపై ఉన్న స్లాబ్ స్థలాన్ని ఆక్రమించి అందులో మేకలు, కోళ్లు పెంచుతూ చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే విషయమై స్థానికులు ప్రశ్నించగా తన్ను ఖాన్ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తన్ను ఖాన్ ఆగడాలు భరించలేని బల్దియా అధికారి మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తన్ను ఖాన్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళల విజయాలను గుర్తించడమే లక్ష్యం

శామీర్‌పేట మార్చి10,ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ వినియోగదారు మన్నికైన బ్రాండ్ అయిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ తన నెల రోజుల బ్రేక్ ద లెబల్ ప్రచారాన్ని ప్రారంభించింది.ఈ సాధికారత ఉపక్రమం అనేది,మూస పద్ధతులను బద్దలు కొట్టి,సాంప్రదాయేతర రంగాలలో రాణించిన మహిళల అద్భుతమైన విజయాలను గుర్తించడం మరియు జరుపుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

## నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**బేగంబజార్,మార్చి 10ప్రభాతవార్త:**
ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని తెలంగాణ భజరంగ్ సేనా ఆద్వర్యంలో కోఠిలోని నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరావు,సునీల్ అగర్వాల్, మనోజ్‌మోగిలాది, అభినవ్‌తివారి, అస్మిత్ అగర్వాల్,నరేష్,అనంద్‌మిశ్రా, రామేశ్వరిమిశ్రా,వీరేందర్ అస్వాతి,రాజారామ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తితో పాటు సేవా కార్యక్రమాలను అందించాలి



ప్రజాఏక్తా జాతీయ అధ్యక్షులు బోనాలశ్రీనివాస్‌గుప్తను సన్మానిస్తున్న దృశ్యం

**అఫ్జల్‌గంజ్,మార్చి10ప్రభాతవార్త:**
భక్తితోపాటు సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలను ఆదుకోవడం ఎంతో ముఖ్యమని ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త అన్నారు .రహీంపురాలో సత్తన్నగల్లీలోఉన్న శంకర్‌జీ,హన్‌మాన్ మందిరంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా బి.శ్రీనివాస్‌గుప్తనుఆలయ కమిటి ప్రతినిధులు జి.నరేష్‌గౌడ్,బి.రాజుముదిరాజ్,కె.మోహన్‌గౌడ్‌లు శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లను ఓడించాలి

**సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త:**
దేశ ప్రజలను మాయ మాటలతో మోసం చేస్తున్న బిజెపి, కా ంగ్రెస్ పార్టీలను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని లోక్‌దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మెదక్, జహిరాబాద్, నిజామాబాదకు చెందిన శరత్‌చందర్‌రెడ్డి, నర్సింగ్ మాదిగ, గోవర్ధన్ ముదిరాజ్ నాయకత్వంలో అనేక మంది లోక్‌దళ్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తామే అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఇతర పార్టీలతో ఎందుకు పొత్తు పెట్టుకుంటున్నాయని ప్రశ్నించారు. శుష్క వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి, కార్పోరేట్, ప్రైవేటు సంస్థల కొమ్ముకాస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : అమృతారెడ్డి




మహిళలను సత్కరించిన అమృతారెడ్డి

**హైదరాబాద్, మార్చి 10 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాచిగూడలోని జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం అకాడమీ ప్రాంగణంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ అమృతారెడ్డి వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందిస్తున్న మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, మహిళా సెంట్రల్ జైల్ హైదరాబాద్ జైలర్ ఎం.జ్యోతి, కాచిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మేఘన, హైకోర్టు అడ్వకేట్ స్నేహబోగ్లో, డెంటిస్ట్ డాక్టర్ తారా రాపర్తిలను ఆమె ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డా.జి.ఎస్.గోపాల్‌రెడ్డి, కరాటె విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### దివ్యాంగ విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్‌షిప్స్ ప్రదానం



కార్యక్రమ గోడపత్రిని ఆవిష్కరిస్తున్న తిరుపతి, భోగరాజు, ప్రదీప్, నానిలు

**నాంపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :**
శ్రీసాయి చంద్ర ఎడ్యుకేషనల్, కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 13 బుధవారం రాత్రి పలువురు వికలాంగులకు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు మాదారి తిరుపతి, లయన్ కుసుమ భోగరాజు, నాని, ప్రదీప్‌లతో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతిని రవీంద్రభారతిలో ఆవిష్కరించి మీడియా ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ఈ స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేస్తారని, ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక ప్రదర్శనల్లో నవరస గాయని ఆమని నేతృత్వంలో సినీసంగీత విభావరితోపాటు ఒకే ఒక్కడు వీడియో పాట ఆవిష్కరింపబడుతుందని వారు వివరించారు.

## నార్‌నౌల అగర్వాల్ సమితి సమావేశం



సమావేశంలో పాల్గొన్న సమితి ప్రతినిధులు

**చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త :**
పాతబస్తీ మిట్టికాషేర్‌లో ఆదివారం హైదరాబాద్-సికింద్రాబాద్ నార్‌నౌల అగ్రవాల్ సమితి సమావేశం ఆదివారం సమితి అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో జరిగింది.జూలై నెలలో సమితి ఆధ్వర్యంలో జరగనున్న గౌరవ యాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు.ఈ సమావేశంలో సమితి అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్,ప్రతినిధులు రవీందర్ అగర్వాల్, రాజేష్ అగర్వాల్,జితేంద్ర అగర్వాల్,కపిల్ జైన్,విశాల్ బన్సల్,అనూప్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మిస్ ఇండియా తెలంగాణ ఊర్మిల చౌహాన్ ఇతర మోడల్స్


సిఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## సిఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**బెజ్జంకి, మార్చి 10, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా టిఎస్ ఆర్టీసి ఉద్యోగులకు 21శాతం పిఆర్సి ప్రకటించినందుకు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ఆధ్వర్యంలో సిఎం ంవంత్‌రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**కోహెడ, మార్చి 10,ప్రభాతవార్త :** దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుంచి నేటివరకు పేదలు, రైతులు, మహిళల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు దేశాభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ ప్రభారీ గుజ్జ సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని తంగళ్లపల్లి కిష్టస్వామి గుట్టపై ఆదివారం బిజెపి కోహెడ మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మూడోసారి ప్రధానిగా మోడీని చూడాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి మరోసారి బండి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈనెల 12న హైదారాబాద్ ఎల్బీ స్టేడియంలో బిజెపి బూత్ అధ్యక్షులు పై స్థాయి నాయకులతో నిర్వహించే బూత్ సమ్మేళనంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారని తెలిపారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జనగాం వేణుగోపాల్‌రావు, ఖమ్మం వెంకటేశం, రాజేంద్ర ప్రసాద్, నర్సయ్య, రమేష్, శ్రీనివాస్,రజినీకాంత్‌రెడ్డి, జగన్, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, గిరిధర్, లింగయ్య, సత్యనారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాములు, రవి, సుమన్, సుధాకర్, సురేష్, కిష్టారెడ్డి, మధుసూదన్‌రెడ్డి నగేష్, హరీష్, రాములు, సాయికిరణ్, రాజయ్య పాల్గొన్నారు.

## శ్రీపార్థివేశ్వరాలయంలో మైనంపల్లి ప్రత్యేక పూజలు


పార్థివేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

**గజ్వేల్, మార్చి 10 (ప్రభాతవార్త):** గజ్వేల్-పజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ పార్థివేశ్వరాలయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలు ఆదివారం పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మైనంపల్లి హన్మంతరావు, నర్సారెడ్డిని స్వామి వారి వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మ శ్రీనివాస్,అమరాది రమేష్, టెంట్ నర్సింలు, కుర్రె మహేందర్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, మాజీ కౌన్సిలర్ తుమ్మ నర్సింలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేతిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ఆంజనేయులుయాదవ్, న్యాయవాది ప్రశాంత్, క్యాసారం బాబా, జిల్లా కిసాన్‌సెల్ కార్యదర్శి మహ్మద్ అజ్గర్, శ్రావన్‌కుమార్, పంజాల రాజుగౌడ్, మామిడి కృష్ణ, గాజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బాధితురాలికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మార్చి 10 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో శనివారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో వృద్ధురాలు చాకలి బుచ్చమ్మ ఇల్లు అగ్నికి దగ్ధం కావడంతో విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించి బాధితురాలికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని ఆమెకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుండి నూతన గృహం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు మహేష్‌గౌడ్, సురేష్, రాజు, బొమ్మ స్వామి, గ్రామస్తులు ఉన్నారు.

## నీలం మధుకు ఘన స్వాగతం

**పటాన్‌చెరు, మార్చి 10,ప్రభాతవార్త:** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌కు ఎక్కడికి వెళ్లినా ప్రధానంగా యువత అపూర్వ స్వాగతం పలుకుతుంది. నర్సాపూర్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా యువకులు వందలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. హత్నూర మండలంలోని సాదుల్ నగర్ గ్రామంలో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నీలం మధు పార్టీ నాయకులు,సన్నిహితులతో కలిసివెళ్లారు. గ్రామానికి చెందిన పెద్దలు, ఆలయ నిర్వాహకులు,యువకులు మధుకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామికి భక్తి శ్రద్దలతో బజనలు చేస్తూ, నీలం మదన్న జయహో అంటూ యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మధు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మదును సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్, గ్రామ అధ్యక్షులు బిక్షపతి, తలారి ప్రసాద్, యాదగిరి, సంతోష్‌గౌడ్, మల్లేశం, నరేందర్, ప్రసాద్, మహేష్,రాజు, గ్రామపెద్దలు, ప్రజలు, కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


నీలం మధుకు స్వాగతం పలుకున్న నాయకులు


కేతకి ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం దృశ్యం


స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకుపోతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# కమనీయం శివపార్వతుల కళ్యాణోత్సవం

◆ పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు ◆ కళ్యాణోత్సవాన్ని తిలకించిన భక్త జనులు

**ఝరాసంగం, మార్చి 10, ప్రభాతవార్త:** పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం ఆదివారం కమనీయంగా కొనసాగింది. మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని ఆదివారం ఆలయం ఆవరణలో పార్వతీ పరమేశ్వరు కళ్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. ఉత్సవాలను తిలకించేందుకు మండల ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులు, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని కళ్యాణాన్ని ఆసక్తిగా భక్తి శ్రద్దలతో తిలకించారు. ఆదివారం అమావాస్య కావడం, జాతర ఉత్సవాలు కొనసాగుతండంతో ఆలయానికి భక్తులు మహాశివరాత్రిని తలపించేలా భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. స్వామి వారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమర్పించారు. ఆలయానికి మాజీ ఎంపి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, సురేష్ కుమార్ శెట్కార్‌లు హాజరు కాగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, నాయకులు బొగ్గుల జగదీశ్వర్, ఉయద్ శంకర్ పాటిల్, ఆలయ మాజీ కమిటి చైర్మన్ వెంకటేశం గుప్తా, బి జగదీశ్వర్, సంతోష్‌పాటిల్, ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్‌లు పోలీసు సిబ్బంది, ఎన్‌సిసి వాలంటీర్లు, ఆలయ ఈఓ శశిధర్, ఆలయ అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ శశికుమార్, భక్తులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**కేశంపేట,మార్చి 10, ప్రభాతవార్త** సతీష్ నాయర్ గురుస్వామి జ్ఞాపకార్థంగా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆమనగల్ లైన్స్ క్లబ్ కేశంపేట అయ్యప్పసేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వ హించారు. గురుస్వామి మీద ఉన్న అభిమానంతో 51 మంది రక్తదాన చేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెంబర్స్ అంజిరెడ్డి రెడ్‌క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలంగౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్‌గౌడ్, మాజీ ఎంపిపి విశ్వనాథం మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి నాయకులు పాండుగౌడ్ సంతోష్‌గౌడ్ మఠం శేఖర్ తిరుమల్ గౌడ్ శ్రీకాంత్‌రెడ్డి రమేష్ మహేష్ అమేశ్ సాయికుమార్ యుగేందర్ యాదయ్య రాజేందర్ వీరేష్ శేఖర్‌గౌడ్ అయ్యప్ప సేవాసమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధరణి సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకి..

**మొయినాబాద్,మార్చి 10, ప్రభాతవార్త** ధరణి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులే రైతులు, ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నారు. అందులో భాగంగా మొయినాబాద్ మండలంలో వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించి ధరణి దరఖాస్తులను పరిష్కరించడంలో భాగంగా మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో సురంగల్ తోల్కట్ట గ్రామాలకు సంబం ధించిన 65 ధరణి దరఖాస్తులను నాయబ్ తహసీల్దార్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో మేడిపల్లి మోత్కుపల్లి గ్రామాలకు సంబంధించి 58 ధరణి దరఖాస్తులను ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో రైతుల సమక్షంలో పరిశీలించడం జరిగింది. ఆతరువాత రెవెన్యూ టీం సభ్యు లు మోఖాపై కూడ వెళ్లి విచారణ చేయడం జరిగింది. ఈ ప్రత్యేక కార్య క్రమంలో బృందంలోని సభ్యులందరూ పాల్గొనడం జరిగిందని మొయినాబాద్ తహసీల్దార్ తెలిపారు.

## క్యారమ్ పోటీలలో సీనియర్ సిటిజన్స్ సత్తా

**బోడుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారమ్ పోటీలలో సీనియర్ సిటిజన్స్ ఉత్సాహంగా పాల్గొని తమ సత్తాను చాటారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మేయర్ జక్క వెంకటరెడ్డి, కార్పొరేటర్ మద్ది యుగేందర్‌రెడ్డి, అంతర్జాతీయ క్యారమ్స్ ప్లేయర్ కే.శ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్స్ ఆటల పోటీలు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. ఆటలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని వివరించారు.ఇలాంటి పోటీలు మరెన్నో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి.నర్సిరెడ్డి, జనరల్ సెక్రెటరీ పి.రవీందర్ రెడ్డి,బొందుగుల కృష్ణ రెడ్డి,సధానంద్, సావిత్రి,నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, వంగేటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి రథయాత్రకు ఘన స్వాగతం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 10, ప్రభాత వార్త:** మహా పుణ్యక్షేత్రం శ్రీ యాదాద్రీ లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి రథయాత్రకు అవుశాపూర్ గ్రామంలో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. యాదాద్రీ లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి హైదరాబాద్ బర్కత్‌పుర యాదగిరి భవన్ నుండి యాదాద్రీ క్షేత్రానికి బయలు దేరగా ఆదివారం ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామానికి చేరుకుంది. స్వామివారి అఖండ జ్యోతి రథానికి ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి స్వాగతం పలికి పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకుని మంగళ హారతులను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీతో పాటు స్థానిక నాయకులు వై. మఛ్చేందర్ రెడ్డి, కొత్త బిక్షపతి గుప్తా, భాను ప్రకాశ్, జి. రాజశేఖర్ రెడ్డి, గుమ్మడి ప్రవీణ్, సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**చౌడాపూర్ మార్చి 10, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో ఓంకారేశ్వర స్వామి దేవాస్థానంలో నిర్వహించిన మహాశివరాత్రి ఉత్సవాల ము గింపు రోజున,శివపార్వతుల పల్లకి సేవలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివరాత్రి పర్వదినం సందర్భంగా మూడు రోజులు అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించిన ఉత్సవ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దైవచింత నతోనే మానసిక ప్రశాంతత,మనోధైర్యాన్ని పొందవచ్చని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు భీం రెడ్డి, ఆలయ అర్చకులు రాజశేఖర్,పిఎసిఎస్ డైరెక్టర్ ముగులయ్య,బ్లాక్ బి అధ్యక్షుడు భరత్,శివ శంకర్,పలువురు నాయకులు,గ్రామస్తులు,పలు గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలు అభివృద్ధి

### మాజీ సర్పంచ్ అంజప్ప

**పెద్దేముల్, మార్చి 10,ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని మాజీ సర్పంచ్ అంజప్ప అన్నారు.ఆదివారం పెద్దేముల్ మండల ఆత్కూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రొడ్డు పనులను గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంజప్ప మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇందిరమ్మ ఇళ్ళు, పావలవడ్డి రుణాలు,రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, పించన్లు తదితర పథకాలను అమలు చేయడం జరిగిందని గుర్తుచేశారు.ప్రస్తుతం సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ హయంలో ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని, మిగతా నాలుగు హామీలను కూడా నేరవేర్చడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జనగామ నర్సిములు, బంటు బాలప్ప, జనార్దన్, పరమటి వెంకటప్ప, తలారి గోరెప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మినరసింహస్వామి 30వ అఖండజ్యోతి యాత్ర

### ప్రజాప్రతినిధులు, నాయకుల స్వాగతం

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మినరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్రకు ఘట్‌కేసర్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 8న హైదరాబాద్ బర్కత్‌పురలోని యాదగిరిభవన్ నుండి బయలుదేరిన స్వామి శోభాయాత్ర సోమవారం యాదాద్రికి చేరుకోనుంది. రథం పై పన్నెండు అడుగుల ఎత్తులో స్వామి, అమ్మవార్ల ప్రతిమలతో దేదీప్య మానంగా దీపకాంతులతో, సర్వాంగసుందరంగా అలంకరించిన దివ్య పుష్ప రథంపై ఊరేగిస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవాలయం వద్ద యాత్రకు శనివారం స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాత్రి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎదులాబాద్ రోడ్డులో మహంకాళీ దేవాలయం వద్ద యాత్ర నిర్వాహకులు బస చేశారు. ఆదివారం ఉదయం దేవాలయం నుంచి ప్రారంభమైన యాత్ర అర్చ కుల వేదమంత్రాలు, శ్రీసూక్త పారాయణంతో రహదారిపై సాగగా మహిళలు మంగళనీరజనాలను అర్పిస్తూ కొబ్బరి కాయలు కొట్టి దర్శించుకోగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌తో పాటు పలువురు నాయకులు యాత్రలో పాల్గొని పూజలు చేసి జాతీయరహదారి వరకు వెళ్లి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో యాత్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మారం లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ కడుపోల్ల మల్లేశ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, నాయకులు పాటి మహిపాల్‌రెడ్డి, రొడ్డ యాదగిరి, ముడబొయిన సంజీవ, పొత్కని మల్లికార్జునరాజు, కడుపోల్ల రాజు, తోక రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాలు రాజ్యాధికారం దిశగా ముందుకుసాగాలి

### అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ కృషి: వరలక్ష్మి

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:** సమాజంలో అంటరానితనం, సామా జిక అణచివేత నిర్మూలనకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని చౌదరిగూడ మాజీ సర్పంచ్ నక్క వరలక్ష్మి నర్సింహ్మా అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 152వ వారం నిత్యపూల కార్యక్ర మం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పిబిఐ కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో చౌదరిగూడ మాజీ సర్పంచ్ నక్క వరలక్ష్మి నర్సింహ్మా ముఖ్యఅతిధిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే రిజర్వేషన్ల ద్వారా బడుగు, బలహీనవర్గాలకు పదవులు సిద్దిస్తున్నాయని తాను ఎస్‌సీ రిజర్వేషన్‌తో సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించానని తెలిపారు. సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు బిఆర్. అంబేద్కర్ కృషి చేశారని ప్రజలకు ఓటుపై చైతన్యం రావాల్సిన అవసర ముందన్నారు. దళితులపై దాడులను అరికట్టాలని ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ వర్గా లు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈసం దర్భంగా భారత రాజ్యాంగ పీఠికపై అందరి చేత అరుణ్‌కుమార్ ప్రమాణం చేయించి రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ మహిళా లోకానికి చేసిన సేవలను భరత్‌కుమార్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యు వజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధాన కార్యదర్శి ఇరిటం శ్రీని వాస్, మాజీ వార్డుసభ్యులు పసుమాల భాల్‌రాజ్, చిలుగూరి ఆనంద్, నాయకులు ఎం.నర్సింగ్‌రావు, కె.నర్సింగ్‌రావు, బండారు రాందాస్, నారాయణ, అశోక్ గౌడ్, రాజేశ్‌కుమార్, తుడుం శ్యామ్, నక్క సాయి, కె.సత్యం, సంజయ్, వెంకటేశ్వర్లు, విష్ణు, సచిన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మహోన్నతమైన శక్తి

**కీసర, మార్చి10,ప్రభాతవార్త:** మహిళ మహోన్నతమైన శక్తి అని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు.శనివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ శక్తి ముందు ఏ శక్తి అయినా దిగదుడిపే అన్నారు. భూ మాత కున్నంత ఓర్పు మహిళలకు ఉంటుందన్నారు.ప్రతి కుటుంబం ఎదుగుదలలో ఆ ఇంటి స్త్రీ పాత్ర ప్రముఖంగా కన్పిస్తుందన్నారు.ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.ప్రపంచ ఆర్థిక పురోభి వృద్ధిలో మహిళల పాత్ర గణనీయమన్నారు.మహిళామణులు ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పేరు ప్రఖ్యాతలు సాధించిన మహిళలను స్పూర్తిగా తీసుకుని ఉక్కు మహిళలుగా ఎదగాలన్నారు.కుటుంబమైనా,దేశమైనా ఆర్థికంగా, సామాజికంగా ఇంకా బలపడాలంటే మహిళలు అన్ని రంగాల్లో ఇంకా ఉద్యుతంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచ మహిళా దినోత్సవం సందరద్భంగా మహిళా సోదరీమణులకు అందరికి శుభాభినందనలు తెలిపారు.ఈ కార్యాక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ గోగుల సరిత వెంకటేష్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోల్ల లక్ష్మీ,ఏ బ్లాక్ అధ్యక్షురాలు బద్దినేని అనంత లక్ష్మీ, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు రామారావు,ప్రధాన కార్య దర్శి ఏనుగు సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వరగంటి వెం కటేష్,మాజీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుమేష్,కౌన్సిలర్ శ్రీలత,జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేరుగు సునీత,మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ధారూర్, మార్చి 10, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో సోమవారం ఉదయం 1.30 గంటలకు ఎంపిపి విజయలక్ష్మి హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుతుందని ఎంపిడివో నర్సింహులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మం డలంలోని అన్ని శాఖల అధికారులు శాఖలవారీగా నివేదికలతో హాజరుకా వాలన్నారు. అలాగే మండలంలోని అందరూ ఎంపిటిసిలు జెడ్పిటిసిలు కో ఆప్షన్ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

## విశ్వకర్మ మనుమయ సంఘం నూతన కార్యవర్గం

**రామాయంపేట, మార్చి 10, ప్రభాతవార్త :** రామాయంపేట విశ్వకర్మ మనుమయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కమ్మరి యాదగిరిచారి, ఉపాధ్యక్షులుగా కొడపర్తి పాండురంగ చారి, ప్రధాన కార్యదర్శిగా కొడపర్తి నరేందర్‌చారి, సహాయ కార్యదర్శిగా కె. వెంకటరాములు చారి, కోశాధికారిగా కొడపర్తి లక్ష్మణచారిని ఎన్నుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ విశ్వకర్మ మనుమయ సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

### గాడిపల్లి భాస్కర్‌ను పరామర్శించిన మైనంపల్లి, నర్సారెడ్డి

**గజ్వేల్, మార్చి 10 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌కు వారం రోజుల క్రితం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ కాగా విషయం తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలు ఆదివారం గాడిపల్లి భాస్కర్ నివాసంకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్‌ను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గతంలో గాడిపల్లి భాస్కర్ టిడిపిలో ఉండగా పరిచయం ఏర్పడిందని, ఆ పరిచయంతోనే భాస్కర్‌ను పరామర్శించి నట్లు తెలిపారు. వారి వెంట పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, మాజీ కౌన్సిలర్ తుమ్మ నర్సింలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేతిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ఆంజనేయులుయాదవ్, న్యాయవాది ప్రశాంత్, క్యాసారం బాబా, జిల్లా కిసాన్‌సెల్ కార్యదర్శి మహ్మద్ అజ్గర్, శ్రావన్‌కుమార్, పంజాల రాజుగౌడ్, మామిడి కృష్ణ, గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

**నర్సాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:** దుర్గప్పగారి అశోక్‌గౌడ్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం గౌడ సంఘం నాయకులు శ్రీరేణుకాఎల్లమ్మదేవి ఆలయంలో ఆయనను సాదారంగా ఆహ్వానించి శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు అయ్యంగారి శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు రమేశ్‌గౌడ్, బిక్షపతి గౌడ్, రాంచందర్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, సుభాష్‌గౌడ్, విజయ్ గౌడ్, సత్యనారాయణగౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, వెంకట్‌నాగేందర్‌గౌడ్, స్వామిగౌడ్, రామకృష్ణాగౌడ్, అనిల్‌గౌడ్, నర్సాపూర్ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### బస్టాండ్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:** నర్సాపూర్ బస్టాండ్ హనుమాన్ ఆలయంలో అమావాస్య ను పురస్కరించుకొని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అమావాస్య అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పూజారి, వేద పండితులు హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్యన ఉదయం నవగ్రహ పూజ, గణపతి పూజ,శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి అభిషేకం,చందనలేపం,హనుమాన్ చాలీసా పారాయణం వంటి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాతలు ఎర్రంహైమావతి రాఘవులు గుప్త, ఓంకార్‌గుప్త కుటుంబ సభ్యుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులందరు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ అమావాస్య అన్నదాన విశిష్టత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామదేవతకు బోనం సమర్పించిన మైనంపల్లి వాని

**చిన్నశంకరంపేట, మార్చి 10,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటలోని సోమేశ్వరస్వామి ఆలయ ఉత్సవాల్లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లి వాని ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతకు బోనం సమర్పించారు. పట్టణ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుఉలు చెల్లించుకున్నారు. కలాకారుల నృత్యాలు అలరించాయి.

### నేడు నర్సాపూర్ పురపాలక సంఘంలో వేలం పాటలు

**నర్సాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:** నర్సాపూర్ పురపాలక సంఘంలో నేడు (సోమవారం) వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు పుర కమిషనర్ జైత్‌రాంనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 11 గంటలకు పురపాలక సంఘం వద్ద వేలం పాటలను నిర్వహిస్తున్నారు. ఈవేలం పాటలు తైబజార్, పశువుల సంత, కసాయి వధశాల వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు ఆసక్తి గల వారు ఈ వేలం పాటల్లో పాల్గొనేందుకు గాను పురపాలక సంఘం లో తెలియపరచగలరని అన్నారు. ఈ వేలం పాటల వివరాలు క్లుప్తంగా వారికి తెలియజేయడం జరుగుతుందని కమిషనర్ జైత్‌రాంనాయక్ తెలిపారు.

### దైవచింతనతో మానసిక ప్రశాంతత

**నందిగామ,మార్చి 10, ప్రభాతవార్త** దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నందిగామ ఎంపిపి ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ దంప తులు అన్నారు. నందిగామ మండలం వెంకమ్మగైడ గ్రామ శివారులో ఉన్న శ్రీ బ్రహ్మారాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఆదివారం ఎంపిపి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

## చెరువులో పడి వ్యక్తి గల్లంతు

### గజ ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టిన ఎస్ఐ

**నర్సాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తున ఒక వ్యక్తి చెరువులో పడి గల్లంతైన సంఘటన నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామ చెరువులో ఆదివారం జరిగింది. ఎస్ఐ పుష్పరాజ్, గ్రామస్తుల కథనం ప్రకారం... పెద్దచింతకుంట గ్రామానికి చెందిన ముద్దం బాలేశ్(45) గేదెలను మేపుతూ జీవించేవాడని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం రోజుమాదిరిగానే గేదెలను తీసుకొని స్థానిక చెరువు సమీపంలో మేపుతుండగా ఆ చెరువలో గేడెలు పడగా వాటి వెంబడి చెరువులో పడి గల్లంతయ్యాడని తెలిపారు. ఈమేరకు స్థానికుల ద్వార విషయం తెలుసుకున్న ఎస్ఐ పుష్పరాజ్ వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు ఈసందర్భంగా గజ ఈతగాళ్లను పిలిపించి గాలింపు చర్యలు చేట్టారు కాగా ఎంత గాలించినా ఇంతవరకు బాలేశ్ అచూకి తెలియలేదని తెలిపారు. గల్లంతైన బాలేశ్ కు భార్య నర్సమ్మ, కుమారుడు ప్రదీప్ ఉన్నట్లు తెలిపారు. ఇంకా గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈసమయంలో ఎస్ఐ పుష్పరాజ్ తో పాటు గ్రామ మాజీ సర్పంచ్ గుండెశివకుమార్,బిక్షపతిగౌడ్, గ్రామస్తులు పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

### వరకట్న వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య

**మొయినాబాద్,మార్చి 10, ప్రభాతవార్త** వరకట్న వేధింపులు భరిం చలేక ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మొయినాబాద్ మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందనవన గ్రామం సరూర్నగర్ మండలం రం గారెడ్డి జిల్లాకు చెందిన భీమమ్మకు ఇద్దరు కూతుర్లు కొడుకు ఉన్నారు. రెండవకూతురు లావణ్య (18)కు, జిహెచ్ఎంసిలో ఆటో డ్రైవర్ గా పనిచేసే పదికోటే రవి (22)కి పెద్దల సమక్షంలో వివాహం జరిపిం చారు. వీరిద్దరు చిలుకూరు గవర్నమెంట్ క్వార్టర్సులో నివాసముంటు న్నారు. పెళ్లి సమయంలో కట్నం ఇవ్వలేదంటూ లావణ్యను తరచుగా మానసికంగా శారీరకంగా వేధించేవాడు. ఈ విషయాన్ని లావణ్య తల్లికి చెప్పింది. వీరికి లావణ్య తల్లి ఎన్నోమార్లు నచ్చజెప్పినా ఎలాంటి మార్పురాలేదు. ఆదివారం రవి అత్తగారైన భీమమ్మకు ఫోన్ చేసి లావ ణ్య నాతో గొడవ పెట్టుకుందని ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదని చెప్పాడు. దాంతో గొడవ పెట్టుకోకుండా మంచిగా ఉండమని నచ్చ చెప్పారు. ఆదివారం ఉదయం ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొందని తెలిపాడు. వరకట్నవేధింపుల వల్లే తన కూతురు మృతి చెందిందని మొయినాబాద్ మండల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో బిత్తిరి సత్తి సందడి

**పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మహా జాతర ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి అధికమయింది. ఆలయానికి బిత్తిరి సత్తి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను తన మాటలతో పాటలతో, డ్యాన్సులతో ఉర్రూతలూగించారు. గాయని, గాయకులు సంధ్య, సౌమ్య, ప్రవీణ్ బృందం సభ్యులతో ఆలపించిన ఫోక్స్ పాటలకు వేదిక ముందున్న లక్షలాది మంది భక్తులు పాటలను అనుకరిస్తూ డాన్స్ చేయడం ఆకట్టుకుంది. డిపిఆర్ఓ సభ్యులు అజయ్ పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి చేరుకుని కళాకారులను ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్ మొమెంటోలు అందించి అభినందించగా ఆలయ ధర్మకర్తలు మనోహర్, సిద్దిరాములు, రఘువీర్ గుప్తా, మోహన్‌రావు, ఉప్పరి వెంకటేశం, నాగభూషణం, సాయిలు, పెంటయ్య, చక్రపాణి, యాదగౌడ్, బాగారెడ్డి, శ్రీనివాస్‌రావు, మాణెమ్మ, శంకర్ శర్మలు శాలువాలతో సన్మానించారు. ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు వంజరి బాలకిషన్‌కళాకారులకు ఆర్థిక ప్రోత్సహం అందచేశారు. జర్నలిస్ట్ నాయకులు మిన్పూర్ శ్రీనివాస్, పుర్రె సుమన్, మోహన్‌రాజు, సాయివికాస్, కల్లేటి సంగమేశ్వర్, శివ చరణ్ సింగ్, బొమ్మ ప్రసాద్ గుప్తా, అంతు నరసింహులు, అంతు శ్రీనివాస్, భాస్కర్, శ్యామ్ పంతులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.


ఏడుపాయల జాతరలో డ్యాన్స్ చేస్తున్న బిత్తిరి సత్తి


దుర్గమ్మ సన్నిదితో టిపిసిసి ప్రదాన


తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం అదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం, మహా శివ రాత్రి పండుగ సందర్భంగా ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయం వెళ్లే వచ్చే భక్తులు తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయానికి పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ తాళ్ల గోపాల్‌రెడ్డి, ప్రధాన అర్చకులు శివప్ప నల్లపోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు శివసత్తుల విన్యా సాల నడుమ భక్తులు బోనాలను డప్పు చప్పుళ్లతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మవారికి ఒడిబియ్యం, బోనం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈఓ సిబ్బందితో మౌలిక వసతులు కల్పించారు. కార్యక్రమం లో ఆలయం జూనియర్ ఆసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అమిత్‌షా సభకు కార్యకర్తలు భారీగా తరలిరావాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు రాఖేష్**


మోడీ సంక్షేమ పథకాల సంచికను విడుదల చేస్తున్న దృశ్యం

**కౌడిపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేదీన ఎల్‌బి స్టేడియంలో అమిత్‌షాతో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు రాఖేష్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఆదివారం వెంకట్‌రావుపేట గ్రామంలో నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ పరిపాలన విధానాన్ని వివరించాలన్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి 400 సీట్లతో గెలుస్తుందన్న ధీమను ఆయన వ్యక్తం చేశారు. అనంతరం మోడీ ప్రభుత్వంచేసిన అభవృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సంచికను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్, మాజీ ఉప సర్పంచ్ శేఖుల, మాజీ వార్డు మెంబర్లు మల్లేశ్, భిక్షపతి, మండల కార్యదర్శి శేఖర్, కోశాధికారి సతీష్, యువమోర్చ అధ్యక్షుడు హరీష్, బూత్ అధ్యక్షులు నాగభూషణం, రాజు, ఆంజనేయులు, పాపయ్య, సంతోష్‌రెడ్డి, మొగులయ్య, నాయకులు కృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

## గోసాయిపల్లిలో ఘనంగా మహాదేవుని రథోత్సవం

**-పాల్గొని పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**


మహాదేవుని రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామంలో మహాదేవుని జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన రథాన్ని గ్రామ ఆచార, సాంప్రదాయం ప్రకారం రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. రథోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డి, ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డిలతో కలసి రథాన్ని లాగి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంజీవరావు పాటిల్, రామ్‌సింగ్, మాజీ సర్పంచ్ సాయగౌడ్, ధనరాజ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను సన్మానించిన టి బేస్ నాయకులు


నూతన ఉద్యోగాలు సాధించినవారిని సన్మానిస్తున్న టిబేస్ నాయకులు

**జహీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ఇటీవల ఉద్యోగాలు పొందిన బంజారా అభ్యర్థులను ఆదివారం ఘనంగా సన్మానించారు. బంజారా నాయకులు శ్రీనివాస్‌పవార్ సౌజన్యంతో జరిగిన సన్మాన కార్యక్రమంలో టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్జున్‌చవాన్ పాల్గొని అభ్యర్థులను (రవీందర్ బానోత్, చంద్రకళ, లలిత, సునీల్, ధనుబాయి, జైపాల్, సుధారాణి, జ్యోతి) లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బంజారా నాయకులు పవార్ శ్రీనివాస్‌నాయక్, రఘునాథ్, వాఘు భానోత్, రామ్ సింగ్ రాథోడ్, మాజీ సర్పంచ్‌లు నారాయణ, కిషన్ బన్నీ లాల్‌సింగ్ రాథోడ్ పాల్గొన్నారు.

## సురేశ్‌శెట్కార్‌కు ఎంపి టికెట్-నల్లపోచమ్మకు పూజలు

**మనూర్, మార్చి 10,ప్రభాతవార్త:** టిపిసిసి ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్ శెట్కార్‌కు జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపి అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం పేరుకు ప్రకటించడంతో ఆ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ రావుపాటిల్ ఆధ్వర్యంలో బోరంచలో కొలువున్న నల్లపోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జహీరాబాద్ స్థానం నుంచి సురేష్ కుమార్ శెట్కార్ భారీ మెజార్టీతో పార్లమెంట్ తలుపులు మరో మారు తట్టేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు సభాష్‌రావు పాటిల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నగేష్ గౌడ్, మారుతిరావు తదితరులు పాల్గొన్నారు.


బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు


పూసల్‌పాడ్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న దృశ్యం

## పూసల్‌పాడ్‌లో సిసి రోడ్డుకు భూమి పూజ

**నాగల్‌గిద్ద, మార్చి 10, ప్రభాతవార్త:** మండలంలోని పూసల్‌పాడ్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు అనిల్ పాటిల్, ఇర్ఫాన్‌ను భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీకాంత్, నాయకులు అనిల్‌పాటిల్, ఇర్ఫాన్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలు అభివృద్దికి ఆమడ దూరంలో నిలిచాయని, కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామం అభివృద్దిలో దూసుకు పోతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌పాటిల్, సంజీవ్ పాల్గొన్నారు.

**మగ్దుంపల్లిలో...**


మగ్దుంపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న దృశ్యం

**మునిపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మగ్దంపల్లిలో ఆదివారం సిసి రోడ్డు నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రసూల్ పాటిల్ భూమి పూజ నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా సహకారంతో గ్రామంలోని ఎస్సీ కాలనీలో 5లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డుకు శ్రీకారం చుట్టామన్నారు. రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల సమస్యలు దూరం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై నాగిశెట్టి, ఈశ్వరప్ప, చాంద్ పాష పాటిల్, సిహెచ్ వీరన్న, బి శ్రీశైలం, సునీల్, ప్రభు, బి అనిల్ పాల్గొన్నారు.

**అల్లాపూర్‌లో...**


అల్లపూర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి పూజలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**మునిపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** మండలంలోని అల్లపూర్ గ్రామంలో 5 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసిరోడ్డు నిర్మాణానికి ఆదివారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు కొల్కూరి శంకరయ్య టీచర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామ కమిటి కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దులు, యూత్ అధ్యక్షులు కొల్కూరి విజయ్, మైనార్టీ అధ్యక్షులు మైబల్లి, గడ్డ సంగయ్య, కొల్కూరి కాశయ్య, మొగులయ్య, ఆగమయ్య, బేగరి మాణయ్య, మొల్ల మోహిన్ పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా రాంరెడ్డి

**మర్పుక్, మార్చి 10 (ప్రభాతవార్త):** బిజెపి మండల అధ్యక్షుడిగా మర్పుక్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి రాంరెడ్డిని నియమిస్తూ ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా సాయి రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి అప్ప గించిన జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామా ల్లో బిజెపి పార్టీ బలోపేతానికి నావంతు కృషి చేస్తానని, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుందని పేర్కొన్నారు.

## సావిత్రిబాయిపూలెకు ఘన నివాళులు

**రామాయంపేట, మార్చి 10, ప్రభాతవార్త :** సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమాన్ని రామాయంపేట పట్టణంలోని పూలే విగ్రహాల సన్నిధిలో శ్రీనివాస్ ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమంను ఏర్పాటు చేయగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆనాటి కాలంలో చదువు నేర్పుతున్న సందర్భంలో తల్లి సావిత్రిబాయి పూలే పడ్డ కష్టములను గుర్తు చేసుకున్నారు. అలాగే పూలే సంస్కరణలు గుర్తు చేసుకున్నారు. పూలే దంపతులు చూపిన సేవా మార్గంలో సమాజంలో ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యతగా సమాజ సేవ చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం నాయకులు చింతల శేఖర్, వెలుముల రమేష్, అబ్రమైన గంగారాం, అల్లాడి వెంకట్, వైఎస్ వెంకట్, సల్మెడ యాదగిరి, కాట్రాల రమేష్, బాలయ్య, మట్టి యాదగిరి తదితర బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


శ్రీసోమేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న మైనంపల్లి హనుమంతరావు

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**చిన్నశంకరంపేట,మార్చి 10,ప్రభాతవార్త:** దేవాలయాలు మానసీక ప్రశాంతతకు నిలయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారం చిన్నశంకరంపేటలోని శ్రీసోమేశ్వరుడి ఆలయంలో నిర్వహించిన స్వామివారి బ్రహ్మోత్సవాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవ రోజు భైరవ పూజ, అగ్ని గుండాలు నిర్వహించారు. ఆయన వెంట పట్టణ తాజా మాజీసర్పంచి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మనోజ్, వినయ్,శివకుమార్, వరప్రసాద్, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీసంగమేశ్వర ఆలయంలో పూజలు


సంగమేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న గణహరి

**చిన్నశంకరంపేట,మార్చి 10,ప్రభాతవార్త:** మండల పరిధి రుద్రారం గ్రామంలోని శ్రీసంగమేశ్వర స్వామి 75వ ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా ఆదివారం గణపతిహోమం నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాలలో రిటైర్డ్ కార్మిక శాఖ కమిషనర్ గణహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృంగేరి పీఠం వేద పండితులచే హోమ కార్యక్రమం నిర్వహించారు. వినయ్‌శర్మ,శివకుమార్‌శర్మ, రామన్నగారి దుర్గాప్రసాద్, గ్రామ తాజా మాజీ సర్పంచి మంచాల లక్ష్మణ్, ఆలయ కమిటి సభ్యులు వడ్ల సిద్దిరాములు, ఆకుల సిద్దిరాములు, కొంగరి బిక్షపతి, పల్ల శ్రీనివాస్, రామన్నగారి మధుసుధన్, మాసాయిపేట రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మిత్రుల చేయూత

**చిన్నశంకరంపేట, మార్చి 10,ప్రభాతవార్త:** మండల పరిధి గవ్వలపల్లికి చెందిన రెడ్డి బిక్షపతి నిటి శుద్ధియంత్రాన్ని ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా యంత్రం ఏర్పాటు కోసం చేసిన చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా రెడ్డిబిక్షపతి చిన్నశంకరంపేటలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 2006లో పదవత తరగతి వరకు చదువుకున్నాడు. బిక్షపతి కుటుంబానికి ఏదైనాచేయాలని భావించిన తోటి మిత్రులు రూ.40వేల సేకరించి అతని కూతురు నీలిమ పేరిట తపాలశాఖలో 5 సంవత్సరాలకు ఫిక్స్‌డ్ డిపాజీట్ చేసి పత్రాలను ఆదివారం కుటుంబానికి అందించారు. నీలిమ తొమ్మిదవ తరగతి చదువుతుందని, ఈ డబ్బులు ఆమె పెళ్లికి ఎంతో కొంత ఉపయోగ పడుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిరెని సంతోష్ గౌడ్, నరేష్ మాంజ, నాగారం నరేష్, దూడ సుధాకర్, ఎనుగుల పృథ్వీరాజ్, ద్యాప ప్రసాద్,కుర్మ రమేష్,పోతరాజు శ్రీమన్, పసుల రమేష్, బందెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కూచన్‌పల్లి హనుమాన్ దేవాలయ అభివృద్ధికి విరాళం

**హవేలీఘనపూరం, మార్చి 10,ప్రభాతవార్త:** మండలంలోని కూచనపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ అభివృద్ధికి, నూతన విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామానికి చెందిన కరుణం సుగుణ రఘుపతి కుమారుడు కరుణం రామక్రిష్ణ(రిపోర్టర్) కుటుంబం వంతుగా 51వేల రుపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ గ్రామంలో హనుమాన్ దేవాయలయంలో పున:ప్రతిష్ట కోసం విరాళాలు సేకరిస్తున్నారని, అందులో బాగంగా నా వంతుగా దేవాలయం అభివృద్ధి కోసం ఆర్థికం సహాయం అందించాలని తెలిపారు. దాతలు ఎవరైన సరె వారి ఆర్థిక స్థోమ తను బట్టి విరాళాలు ఇచ్చి నూతన ఆలయ అభివృద్ధి పనులకు తోడ్పడాలని ఆయన కోరారు. గ్రామంలో అందరికన్నా ఎక్కువ విరాళం అందచేసిన రామకృష్ణఉ హనుమాన్ దేవాలయ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి మదు పంతులు, బిక్షపతి, రమేష్, శ్రీకాంత్, సతీష్ గౌడ్, చరణ్,శివ, సత్యగౌడ్ తదితరులున్నారు.

## వెల్దుర్తిలో ఆర్య వైశ్యుల అన్నదాన కార్యక్రమం

**వెల్దుర్తి, మార్చి10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య కావడంతో హనుమాన్ ఆలయంవద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్యులు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి అమావాస్యరోజు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్యులతో పాటు భక్తులు, ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ప్రదీప్ గుప్త, సభ్యులు సురేష్‌గుప్త, రమేష్‌గుప్త, శ్రీనివాస్‌గుప్త, హరిబాబు గుప్త, నాగరాజు, నరేందర్, సుధాకర్‌గుప్తలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**హవేలీఘనపూరం, మార్చి 10,ప్రభాతవార్త:** మండలంలోని ఆదివారం ఫరీద్‌పూర్ గ్రామానికి చెందిన సింధు కనకయ్య పూరి గుడిసె కాలిపోవడంతో కనకయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు తెలుపగా వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని ముఖ్య అనుచరులు అయిన పరుశురాంగౌడ్, అక్బర్ బ్రహ్మములను బాధితుని ఇంటికి పంపించి ఆర్థిక సహాయం అందచేయించారు. కనకయ్యకు నలుగురు పిల్లలతో కుటుంబ భారంతో సతమతమవుతున్న కనకయ్య కుటుంబ పరిస్థితుల విషయాన్ని తెలుసుకొని ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యే రోహిత్‌రావుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


నవీన్‌కుమార్‌కు నియమక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## బిజెపి మండల అధ్యక్షుడిగా నవీన్‌కుమార్

**టేక్మాల్, మార్చి 10, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) టేక్మాల్ మండల అధ్యక్షుడిగా నవీన్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రకటించారు. ఆదివారం మెదక్ పార్టీ కార్యలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీ అధ్యక్షులు నవీన్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించినందుకు కృతజ్ఞతలు చేశారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయికోటి శామయ్య,రెడ్యానాయక్, పుండరికం, దుర్గాప్రసాద్, సిద్దిరాములు, రాజు, సుదర్శన్, నాగరాజు, పవన్, రాములు, సత్యనారాయణ, బాలరాజ్‌గౌడ్, శివసేనాతి,అంబయ్యలతో పాటు తదితరులున్నారు.

## సావిత్రీబాయి పూలెకు ఘన నివాళులు


సావిత్రి బాయిపూలెకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, మార్చి 10 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి వేడకలను మిత్ర మండలి 1986-87 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మిత్రమండలి అధ్యక్షులు బూట్ల రాజమల్లయ్య,కార్యదర్శి దొడ్డి శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, మోహన్, రాజేంద్ర ప్రసాద్, మహేందర్, వెంకటరమణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డి టౌన్, మార్చి 10, ప్రభాతవార్త:** సావిత్రిబాయి పూలే 127వ వర్దంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశంలో సావిత్రిబాయి మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, పీడిత ప్రజలు స్త్రీల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మికం సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, కార్యదర్శి హరీష్‌గౌడ్, నాయకులు కుమార్ గౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం


సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న కాంగ్రెస్ నాయకులు

**న్యాల్‌కల్, మార్చి 10, ప్రభాతవార్త:** మండలంలోని రుక్మాపూర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో 5 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించామని, కాంగ్రెస్ హాయంలో ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో దూసుకుపోవడం ఖామయని భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, ముంగి శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, మల్లప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగల్‌గిద్దలో బిజెపి బూత్ సమావేశం


నాగల్‌గిద్దలో బిజెపి బూత్ సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**నాగల్‌గిద్ద, మార్చి 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ బూతన స్థాయి కార్యకర్తలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమం పార్టీ ఎస్సీ మోర్చా అసెంబ్లి అధ్యక్షులు సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో కొనసాగింది. పార్టీ అభ్యున్నతికి, రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని పార్టీ అభ్యర్థి విజయానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో పార్టీ నాయకులు బసవరాజ్, వెంకట్‌రెడ్డి, అంజన్న, శ్రీనివాస్ పాటిల్, గుణవంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు 0 కరెంటు బిల్లు అందచేత

**మునిపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్‌లలోపు విద్యుత్ బిల్లులు వచ్చిన వారికి కాంగ్రెస్ నాయకులు శంకరయ్య ఆదివారం 0బిల్లులు అందచేశారు. మండలంలోని అల్లాపూర్‌లో గ్రామస్థులకు నాయకులు శంకరయ్య 0 బిల్లులు అందించగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ మాణమ్మ, రేషల్ డీలర్ శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు విజయ్, ఆగమయ్య, బోయిని మొగులయ్య, మొగులయ్య, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు 0 కరెంటు బిల్లులు అందచేస్తున్న కాంగ్రెస్ నేత శంకరయ్య